# పడమటి కొమ్మల్లో సంధ్యారాగం



కథ

చెన్నా రామమూర్తి
వేంపల్లి గంగాధర్

## చినుకులు కురుస్తున్నాయి.

**ఆకాశమంతా నల్లటి మబ్బుల పందిరేస్తోంది.**

**పెద్దవానో, వరదో కమ్ముకొచ్చేట్లుంది.**

సంధ్యాకిరణాల్లో వాలుగా కురిసే చినుకులు ముత్యాల్లా నేలను ముద్దాడుతున్నాయి. ఉండి ఉండి వీచే గాలి తెమ్మెర తాకిన చినుకులు ఇంద్రధనుస్సును ఆహ్వానిస్తున్నాయి. చెట్లు గాలితో సయ్యాటలాడుతూ, కురిసే చినుకుల్తో తలంటు స్నానం చేస్తున్నాయి. వర్షంలో తడుస్తూ సదాశివం ఇల్లు చేరుకున్నాడు. భార్య జానకికి గొడుగందించి లోపలికెళ్ళాడు.

కాఫీ అందించి సదాశివం పక్కనే నిల్చుంది జానకి.

సదాశివం మౌనంగా కాఫీ తాగడం విసుగేసింది జానకికి. వర్షించడానికి సిద్ధమైన మేఘం కాసేపాగినట్లు, సదాశివం భావాలు బయటకు రావడానికి తటపటాయిస్తున్నట్లున్నాయి.

"ఏమన్నారు వాళ్ళు..." అంది జానకి నిశ్శబ్దాన్ని శాబ్దికం చేస్తూ.

"రేపు సంధ్యని చూడడానికి వస్తామన్నారు" అన్నాడు టెలిగ్రాఫర్ పదజాలంలా పొడిగా.

"విషయం చెప్పరా..." అంది అనునయిస్తూ.

అడగాలని అనిపించకున్నా మనసు పడే తపనని తెలిపింది.

సదాశివం కళ్ళలో కాస్తంత కోపం తొణికిసలాడింది.

నొక్కిపట్టాడు....

"మీ వ్యవహారం నాకేమీ అర్థం కాదు" అన్నాడు.

"అర్థం కాదని మీరు ప్రతిసారీ విసిగించుకుంటూనే ఉన్నారు. వచ్చిన ప్రతి సంబంధం కుదరకుండానే పోతుంది. మీరు విషయం చెప్పాల్సింది..." అంది జానకి.

"చెప్పాలనే నాకూ అనిపించింది. కానీ చెప్పకుండానే వచ్చాను. వాళ్ళు వచ్చి అమ్మాయిని చూసిన తర్వాత చెబుదామనుకున్నాను. ముందు వాళ్ళను చూడనివ్వు..." అన్నాడు.

కోపం అయితే వచ్చింది. కానీ...ఎవరిమీద తను కోపగించుకోవాలో తెలియని పరిస్థితి సదాశివానిది.

భార్య జానకి- ఏమనాలి తనని...

ముప్పయ్యేళ్ళ సహచర్యంలో ప్రతి మాటకీ అవునన్నదే గాని దేనికీ కాదన్నది లేదు.

హిమబిందు, సంధ్యలకి తల్లిగా, ఏ లోటూ రానివ్వక కంటికి రెప్పలా చూసింది. అన్నింటా తానై, ఆలనా పాలనా చూసి, అడుగులు నేర్పిన దగ్గర్నించీ, జీవిత గమ్య నిర్దేశ్యం వరకూ, నావకు చుక్కానిలా పిల్లల జీవితాల్లో అల్లుకుపోయింది జానకి.

సగటు మనిషిగా తలెత్తుకు తిరగాలే గాని, దైన్యస్థితి మన జీవితాల్లో పొడచూపకూడదన్న భావాల్ని నిత్యం పిల్లల మనసుల్లో చెరగని ముద్ర వేయడానికి తనవంతు కృషి ఎపుడూ చేయటంలో విఫలమవటం ఎరుగదు.

అలాంటి జానకిని ఏమనాలి.

హిమబిందు- పెద్దమ్మాయి.

కడిగిన మంచు ముత్యంలాగుంటుంది. కట్టు, బొట్టు, వ్యవహారం, నడకతీరు... దేనితో పోల్చటం కుదరదు. పోల్చినా ఆ పోలికకు తీసుకున్న వస్తువుకే హిమబిందు పోలిక అబ్బిందనవచ్చు. యం.ఎస్సీ కంప్యూటర్స్ చేసింది.

"మా వంశానికి మణిపూస" అంటాడు సదాశివం.

కూతురు ఉన్నతిని తనివితీరా ఆస్వాదించి పులకిస్తుంది జానకి. తల్లిగా నాకిది చాలు" అంటుంది. అందంగా నిర్మించుకున్న పొదరింటి ముందు విరబూసిన పద్మంలా హిమబిందు.

సంధ్య- చిన్నమ్మాయి.

బి.యస్సీ బయోటెక్నాలజీ చేసింది.

లేత మామిళ్ళనారగించిన మృదుమధుర కోమల గీతికల్ని రంగరించే కోయిలమ్మకు పలుకులు నేర్పే స్వరమాధుర్యం సంధ్యది. ఆ స్వరం ముందు ఎన్ని డిగ్రీలయినా దిగదుడుపే....!

సంధ్య రాగాల్లో సరిగమలు గమకాన్ని మిళితం చేసుకొని, నదీతీరాల గాలి తెమ్మెర సోయగాల్ని, సాగర నురగలు మోసుకొచ్చే కమ్మని లాలిత్యాన్ని రంగరించి మమైకం చెందేలా చేస్తోంది ఆ స్వరం.

పలుకు పాటై పరవళ్ళు తొక్కుతుంది.

పాట మంత్రాక్షరియై మంత్రముగ్ధుల్ని చేస్తుంది. అవకాశం అంది పుచ్చుకొని, ఇంతింతై అన్నట్లు నేల నాలుగు చెరుగులా తన స్వరమాధుర్యాన్ని కురిపించి, అదే మాధుర్యాన్ని కొన్నివేల గొంతుల్లో ఎప్పుడూ ప్రతిబింబించేలా చేసింది.

"అలాంటి పిల్లలు చాలు ఏ దంపతులకయినా" అన్నట్లనిపించేవాళ్ళు హిమబిందు, సంధ్య.

** ** **

"కాలం విధించే శిక్షకు ప్రతి మనిషీ బానిస కావాల్సిందే. అలా అనుకుని విధికి తల వంచాల్సిందే" అంటాడు సదాశివం.

హిమబిందు రషీద్‌ను పెళ్ళి చేసుకోవాలనుకుంది.

వారం ముందే ఈ విషయాన్ని చెప్పింది హిమబిందు.

సంస్కృతి గురించి, సాంప్రదాయం గురించి, తల్లిదండ్రుల అనుబంధం గురించి, తన జీవితం గురించి, తనకు పుట్టబోయే బిడ్డల గురించి, వారి భవిష్యత్తు గురించి క్షుణ్ణంగా వివరించాడు సదాశివం.

వేలం వెర్రిగా వస్తున్న సినిమా సంస్కృతి, టి.వి. సంస్కృతి, కట్టిపడేస్తున్న జీవితాల ముసుగుల్ని తొలగించడం కష్టమే అయినా మన సంస్కృతి మనల్ని ఒకడుగు ముందుకేసేలా చేస్తుంది. అదే ప్రయ

త్నంలో చేయాల్సిందంతా చేశాడు సదాశివం.

జానకి ముఖం పిడికెడంతయ్యింది.

హిమబిందు ఆలోచనల్లో మార్పు లేదు.

వారం గడిచింది.

రషీద్‌తో వెళ్ళిపోయింది హిమబిందు.

సంఘటన తర్వాత తల తీసేసిన భావనతో బతకాల్సి వచ్చింది సదాశివానికి. పొగిలి పొగిలి ఏడ్చిన జానకి మనసులో వెళ్ళడించడానికి ఇక ఏ భావనా లేదు. సంధ్యని పట్టుకొని ఏడవడం తప్ప!

ఆ మాధుర్యపు ఒరవడిలో అన్నీ మరచి మమైకం చెందుతుంది. ఆ తన్మయత్వానికి ఎల్లవేళలా సహకరిస్తాడు కీబోర్డు వాయిస్తున్న డేవిడ్. తన 'హై పిచ్'కి 'లోపిచ్'లో కీ బోర్డు వాయిస్తున్న డేవిడ్‌ను చూసి "ఎందుకు నన్ను ఫాలో అవ్వరు" అంటుంది. "అదే మాధుర్యం అంటే" అంటాడు డేవిడ్.
రాగాలు, పాటలు, కీబోర్డు, డేవిడ్- ఇవే సంధ్య జీవితం.

మరుపు దేవుడిచ్చిన అద్భుతమైన వరం అంటారు. జరిగింది పీడకల అని మరవటానికి ఇది రక్తసంబంధం గదా! ముళ్ళు గిటారిస్తున్నట్లు ఆ విషయం తాలూకు జ్ఞాపకం మనసును తొలుస్తూనే ఉంటుంది.

సంస్కృతిని కాసేపు అలా ఉంచితే-

హిమబిందు కోణంనుంచి రషీద్ నిజమైన మనిషి.

ఎం.బి.ఏ. పూర్తి చేసుకొని ఉద్యోగంలో చేరలేదు. ఆక్వా కల్చర్‌లో లక్షలకు. లక్షలు సంపాదించి, తనంటే ఏంటో చాటుకుంటున్న యువకుడు. హిమబిందును పువ్వుల్లో పెట్టుకుని చూసుకుంటాడు. ఏ కొరతా లేని జీవిత మకరందాన్ని వారి స్వంతం చేసుకుంటారు. . రషీద్, హిమబిందులు.

"ఇళ్ళు విడిచివెళ్తే మళ్ళీ ఈ గడపను తొక్కవద్దు. మేం లేమనుకో. చచ్చినామనుకో" అన్న సదాశివం మాటలు ఇద్దరి జీవితాల మధ్య ఒక పెద్ద అడ్డు గోడగా నిలిచాయి.

కాలం సాగిపోతూ ఉంది ఇలా...అనంత ప్రవాహంలా.

** ** **

కథ ఇక్కడితో ఆగిపోలేదు.

అసలు సమస్యకు ఇదే అంకురార్పణ.

హిమబిందు తనకు నచ్చిన వాడిని తాను చూసుకొని వెళ్ళిపోయిందే గాని తర్వాత పెళ్ళికి సిద్ధంగా ఉన్న సంధ్యను గురించి ఆలోచించలేకపోయింది. ఆ అనాలోచిత నిర్ణయం ఇపుడు ఆలోచన తెచ్చి పెట్టిన సమస్యగా సదాశివానికి తగిలింది శూలంలా...!

సంధ్యకు ఎన్ని సంబంధాలు చూస్తున్నా, అన్నీ 'హిమబిందు' అనే బలమైన వలయం దగ్గర చిక్కుబడిపోతున్నాయి. ఇప్పుడూ మళ్ళీ అదే సమస్య...

తెల్లారింది.

పెళ్ళివాళ్ళు వచ్చే వేళయింది.

జానకి ఉదయం నుంచి పోరు పెడుతున్నా సంధ్య తయారవటం లేదు.

అయిష్టంగానే జడ వేసుకుంటోంది.

స్నేహితులు, బంధువర్గం వచ్చి ముచ్చట్లు కొనసాగిస్తున్నారు.

అందరి ముఖాల్లో ఆనందం.

ఇంతటి ఆనందంలోనూ సదాశివం, జానకి మనసుల్లో వెలితి తొణికిసలాడింది.

పట్టుచీర అందించింది జానకి.

అయిష్టంగా అందుకుంది సంధ్య.

ఆ అయిష్టతలోని ఆంతర్యం అణువణువునా జానకి హృదయాన్ని కదిలించింది. ఏమీ ఆలోచించలేకపోయింది.

ఈ సంబంధమయినా తప్పక కుదరాలని దేవుడిని ప్రార్థించింది జానకి. ఆ ప్రార్థనలోని పాతిక భాగంలో హిమబిందుకు సంబంధించిన విషయం చోటుచేసుకుని, "కుదురుతుందంటావా?" అన్న ప్రశ్నార్థకాన్ని ముఖంపై నిలిపింది. విద్వత్తులేని తనం.

వచ్చిన బంధువుల్ని విచారిస్తున్నాడు సదాశివం. వెలితిభావం కనిపించకుండా ఉండడానికి ముఖానికి నవ్వులు పులుముకున్నాడు. జానకికి, సంధ్యకి సూచిస్తూ ఉన్నాడు.

సంధ్యని చక్కగా ముస్తాబు చేశారు.

సంపంగి పట్టుచీరపై, కురుల్లో కనకాంబరాలు, గుండు మల్లెల గుత్తులు, మరింత శోభనిచ్చే నగలు, అన్నీ కలిపి కుందనపు బొమ్మలా సంధ్య. పెళ్ళివాళ్ళు వచ్చారు.

సాదరంగా ఆహ్వానించారు. మాటలు కలుపుతున్నారు. వాళ్ళు సంధ్యని పేరు అడిగారు. చదువడిగారు. అలవాట్లు అడిగారు. అలవాట్లను జానకి వివరించింది.

పాటల ప్రోగ్రాములు, అవార్డులు, సన్మానాలు, ఖ్యాతి- అందరూ ఆశ్చర్యచకితులై అనురాగం నిండిన హృదయాల్తో సంధ్యను చూశారు.


వచ్చినవారిలో ఒకావిడ సంధ్యని పాట పాడమని అడిగింది.

సంధ్య చిక్కుబడింది. మనసు మొరాయించింది.

జానకి గూడా పాడమని అంది.

సంధ్య తల్లి వైపు చూసింది.

ఆ చూపుల్ని భరించలేకపోయింది జానకి. వాటి అర్థాలు ఆ ఇద్దరికే తెలుసు.



"ఈ మధ్య జలుబు చేసింది. ప్రాక్టీస్ లేదు. ఇపుడు పాడలేను" అని పొడిగా చెప్పింది సంధ్య. భావాల్ని అర్థం చేసుకున్నారు తల్లిదండ్రులు.

పెళ్ళిచూపుల కార్యక్రమం ముగిసింది.

పెళ్ళికొడుకు తండ్రిని వసారాలోకి పిలిచాడు సదాశివం.

హిమబిందు చేసిన తప్పిదాన్ని వివరించాడు.

తన వంశంలో ఇలాంటి సంఘటన ఎప్పుడూ జరగలేదని, ఇకపై జరిగే అవకాశం లేదని వివరించాడు.

ఆయన వింటూండిపోయారు.

"అన్నీ జరిగిన తర్వాత, ఎవరో బయటివాళ్ళు ఈ విషయం చెబితే విని, అపుడు మీరు బాధపడితే బాగుండదని, వాస్తవాన్ని నేనే ఇపుడు చెబుతున్నాను" అని చెప్పి సమాధానం కోసం ఆయన ముఖంలోకి చూశాడు సదాశివం.

ఆ ముఖంపై వెకిలినవ్వు దట్టంగా పరుచుకుంది.

"సారీ... మీకు తగిన సంబంధం చూసుకోండి" అంటూ సూటిగా చూసిన చూపు గుండెను పెరికేస్తున్న బాధను కలిగించింది. తటాలున హిమబిందు జ్ఞాపకమొచ్చింది.

** ** **

బాధను మరచిపోయేందుకు గంటల తరబడి ప్రాక్టీసను ఎన్నుకుంది సంధ్య.

ఆ మాధుర్యపు ఒరవడిలో అన్నీ మరచి మమైకం చెందుతుంది. ఆ తన్మయత్వానికి ఎల్లవేళలా సహకరిస్తాడు కీబోర్డు వాయిస్తున్న డేవిడ్. తన 'హై పిచ్'కి 'లోపిచ్'లో కీ బోర్డు వాయిస్తున్న డేవిడ్‌ను చూసి

అంటాడు డేవిడ్.


రాగాలు, పాటలు, కీబోర్డు, డేవిడ్- ఇవే సంధ్య జీవితం.

** ** **

"అమ్మా మేం ప్రోగ్రామ్స్ ఇవ్వటానికి అమెరికాకు వెళ్తున్నాం" అంది సంధ్య.

"పెళ్ళి చేయాలనుకుంటున్నాం గదా! సంబంధాలు అడపా దడపా వస్తున్నాయి. సంబంధం కుదిరి పెండ్లి అయిపోతే మా బాధ్యత తీరుతుందమ్మా. తర్వాత భర్త తో కలిసి ఎక్కడికయినా నిరభ్యంతరంగా వెళ్ళవచ్చు..." మనసులోని భావనను తెలిపింది జానకి.

ఆలోచించే మనసు లేకుండా, చీదరించుకునే ఈ మనుషుల మధ్య బతుకుతూ, నిత్యం మనసుని చంపుకుని బతకటం నా చేతకావటం లేదమ్మా...నా ప్రతి పాటకు అనుగుణంగా సంగీతాన్నందించే డేవిడ్ నాకు అన్నివిధాల నచ్చాడు" అమ్మవైపు తిరిగింది సంధ్య.



మౌనంగా వింటూ ఉంది జానకి.

డేవిడ్‌ని చూశావు గదమ్మా. అద్భుతమైన సంగీత సామ్రాజ్యాన్ని నిర్మిస్తున్నాడు. ఆయన సంగీత ప్రతిభకే ఈ అమెరికా ఛాన్సు గూడా వచ్చింది. ఆయనతో కలిసే ఇపుడు అమెరికా వెళ్తున్నాను. ఆరు నెలల ఒప్పందంపై వెళ్తున్నాం. అన్నీ సమకూరితే అక్కడే ఉండాలని గూడా అనుకుంటున్నాం. రేపు నెల ఆరవతేదీన బయలుదేరి వెళ్తున్నామమ్మా" అంది సంధ్య.

సదాశివం వాలుకుర్చీలో కూర్చొని ఆకాశం వైపు చూస్తూ కళ్ళు మూసుకున్నాడు. దట్టమైన చీకట్లు తనని అల్లుకుంటున్నాయి. "రషీద్ వెంట వెళ్ళిపోయి ఎక్కడో బతుకుతోంది హిమబిందు. డేవిడ్‌ను తీసుకెళ్ళి అమెరికాలో బతుకుతోంది సంధ్య. వీళ్ళెందుకిలా చేశారు. కులంగాని కులంవాళ్ళ తో బతుకుతూ నా సంస్కృతిని వెక్కిరించి వెళ్ళారు. ఆ వెక్కిరింపు సభ్యసమాజానికీ వెక్కిరింపు అయ్యింది. దాయాదులు ఎవ్వరూ ఇంటిపట్టుకు రావటం లేదు. పలకరింపులు లేవు, పిలుపుల్లేవు. స్నేహితులు గూడా ఒక్కరొక్కరు రావటం మానేశారు. మేమిద్దర మే వృద్ధ పీనుగుల్లా....ఎంటో జీవితం.

ఊపిరి సలపటం లేదు జానకికి.

"హిమబిందు రషీద్ వెంట వెళ్ళిపోయినపుడు నాన్న తలదించుకోలేకపోయాడు. ఇపుడు నీవు డేవిడ్ వెంట వెళ్తానంటున్నావు. ఇక నాన్న బతగ్గలడా?" అంటూ సంధ్య వైపు తిరిగింది.

అప్పటికే సంధ్య గేటు దాటి బయటికి నడుస్తోంది.

** ** **

ఏకాంతం...

ఏకాంతంలో విషాదాంత సన్నివేశం.

సదాశివం...జానకి...

సదాశివం వాలుకుర్చీలో కూర్చొని ఆకాశంవైపు చూస్తూ కళ్ళు మూసుకున్నాడు. దట్టమైన చీకట్లు తనని అల్లుకుంటున్నాయి.

"రషీద్ వెంట వెళ్ళిపోయి ఎక్కడో బతుకుతోంది హిమబిందు. డేవిడ్‌ను తీసుకెళ్ళి అమెరికాలో బతుకుతోంది సంధ్య. వీళ్ళెందుకిలా చేశారు. కులంగాని కులంవాళ్ళతో బతుకుతూ నా సంస్కృతిని వెక్కిరించి వెళ్ళారు. ఆ వెక్కిరింపు సభ్యసమాజానికీ వెక్కిరింపు అయ్యింది. దాయాదులు ఎవ్వరూ ఇంటిపట్టుకు రావటం లేదు. పలకరింపులు లేవు, పిలుపుల్లేవు. స్నేహితులు గూడా ఒక్కరొక్కరు రావటం మానేశారు. మేమిద్దరమే వృద్ధ పీనుగుల్లా....ఎంటో జీవితం.

ఆరు మాసాలకు తిరిగి వస్తానని అమెరికా వెళ్ళిన సంధ్య రెండు సంవత్సరాలు గడిచిపోయినా తిరిగిరాలేదు. అయితే అది అద్భుతాలే సృష్టిస్తోంది. అనేక భాషల్లో పాడటం నేర్చుకుంది. అది అమెరికాలో ఉన్నా ఇక్కడి ప్రతి సీడీ ప్లేయర్లో తనగొంతు మార్మోగుతూనే ఉంది. ఈ మధ్య స్వంత ఆల్బం గూడా చేసింది.

అన్నీ సరే మా గుండెకోతను భరించేదెవ్వరు. కనీసం వినేవారెవ్వరు..." పరిపరి విధాల తమ జీవిత వ్యథను తామే వినిపించుకుంటూ, అనాలోచితంగా కాలాన్ని వెళ్ళదీస్తున్నారు దంపతులు.

** ** **

దేశంకాని దేశం.

ఎవరూ తమవారు కారు.

ఎవరికీ తమ గురించి తెలియదు.

సంధ్యకు తెలిసిందల్లా ఒక్కటే. తన గానం...తన గాత్రం... తన పాట... తన పల్లవి....డేవిడ్ అనురాగం...

పాటల ప్రవాహంలో సాగిపోతోంది జీవితం.

** ** **

పరుగు పరుగున జానకి దగ్గరకు వచ్చింది ఎదురింటి లక్ష్మి. ఆంటీ...ఆంటీ టి.వి.పెట్టుకోండి ఆంటీ.... సంధ్య అక్క అమెరికాలో పాడుతున్న పాటల ప్రోగ్రాం 'లైవ్' వస్తోంది" అంది... కూర్చుంది లక్ష్మి.

సదాశివంవైపు చూసింది జానకి. తను పట్టించుకోనట్లు ఉన్నాడు నిర్లక్ష్యంగా.

ధైర్యంగానే వెళ్ళి టి.వి. ఆన్ చేసింది జానకి.

పాటల ప్రోగ్రామ్... లైవ్... అమెరికా నుంచి.

అమెరికాలో తెలుగు సమాఖ్యవారు ఏర్పాటు చేసిన కార్యక్రమం.

సంధ్య పాడుతోంది.

"ఆదినుంచి ఆకాశం మూగది

అనాదిగా తల్లి ధరణి గొప్పది

నడుమ వచ్చి వాలుతాయి మబ్బులు...!"

సంధ్యరాగం వేణునాదంలా పల్లవిస్తోంది

న్యూయార్క్ నగరంలోని పెద్ద ఆడిటోరియంలో

శ్రోతలు మంత్రముగ్ధుల్లా ఆలకిస్తున్నారు.

ఆ స్వరం సరిహద్దుల్ని చెరిపేస్తూ

అడ్డుగోడల్ని బద్దలు కొడుతూ, తరంగాల్లా హృదయాల్ని మీటుతున్నాయి.

చుట్టుపక్కల, ఇరుగు పొరుగువారు ఒక్కరొక్కరు ఈ మధ్య రాసాగారు.

బంధువులు, ఆత్మీయులు, మిత్రుల నుండి ఫోన్లు పలకరిస్తున్నాయి.

అడపాదడపా పిలుపులు వస్తున్నాయి.

దూరమైన లోకం దగ్గరవుతున్నట్లనిపించింది ఇద్దరికీ.

●

**తెల్లమచ్చలు**

చికిత్స ప్రారంభించబడిన 20 గంటల్లోనే రంగుమారడం ఆరంభమవుతుంది. వెంటనే 100% గ్యారంటీ. పూర్తిగా నయమవుతుంది. అత్యవసర చికిత్సకు వైద్యాజీకి నేరుగా వ్రాయండి లేదా 15 రోజుల మందును ఉచితంగా పొందండి.

**లైంగిక వ్యాధులు**

స్వప్న స్కలనం,శీఘ్రస్కలనం, అంగం చిన్నదిగా, సన్నగా లేదా వంకర తిరిగి ఉండడం వంటి వాటితో భాద పడుతుంటే 100% గ్యారంటీడ్ చికిత్స కోసం వ్రాయండి లేదా 15 రోజుల మందు ఉచితంగా పొందండి. ఆర్గాన్ డెవలపర్ యంత్రం కూడా ఇక్కడ లభించును. దాని విలువ రూ. 450/-లు. ఆర్గాన్ మర్దనా ఆయిల్ ఈ యంత్రంతో ఉచితం.

**ADDRESS: VAIDYA SURYA PRAKASH(H3)**
**P.O: KATRI SARAI (Gaya)**
**Ph.No. 06112-289413, 289352.**
**Mob.Ph: 09431025437.**